RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 243 సోమవారం జూన్ 30 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# అవినీతి రాజ్యం
# గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో





- ఏసీబీ దాడులు జరుగుతున్న, రోజురోజుకు పెరుగుతున్న అవినీతి
- తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యం పని కావాలంటే ముడుపులు తప్పనిసరి..!
- జిరాక్స్ సెంటర్ ల నిర్వహకులతో కుమ్మక్కై ఇష్టారీతిన పైసా వసూల్
- జిరాక్స్ సెంటర్ ల వద్దకు వెళ్ళి ముడుపులు సమర్పించుకొని అక్కడ అప్లికేషన్ ఇస్తేనే పనులు.
- భూమి ఎక్కువ ఉంటే ఒక ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున డిమాండ్.
- కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కావాలంటే మూడు వేలు తప్పనిసరి
- ఎంక్వయిరీ కి వెళ్తే కచ్చితంగా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే.
- ఇవ్వకపోతే అప్లికేషన్ రిజెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.
- అధికారుల చేతుల్లో లంచం లేకుండా ముందుకు సాగటం లేదు.
- పాస్ బుక్ లు తనిఖీ చేస్తే ఆ అవినీతి తిమింగలం బండారం అంతా బయటకు వస్తుంది.
- చనిపోయిన వ్యక్తులనే సాక్షాలుగా సంతకాలు కూడా పెట్టించడంలో ఎమ్మార్వో స్టైలే వేరు.
- కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ఐ దగ్గర నుంచి మొదలుపెడితే ఎమ్మార్వో దాకా దొరికినంత దోచుకోవడం..

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి, జూన్ 28:సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. గరిడేపల్లి మండలంలో రెచ్చిపోతున్న ఆ తాసిల్దార్ అతనికి అడ్డు చెప్పే వాళ్ళు లేరా ఇంకా చెప్పకపోతే ఆగడాలు మితిమీరి అవినీతికి అడ్డగా మారిన ఆ తిమింగలాన్ని ఏం చేస్తారు గతంలో నగర పరిధి మండలాల్లో







అక్రమార్కులకు గట్టిగానే సహకరించినట్లు సమాచారం అందిన కాడికి దండుకొని అక్రమాలకు పాల్పడితే తహసీల్దారిపై విజిలెన్స్ దృష్టి సారించాలని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు , ఆ ఎమ్మార్వో నేరుగా మాట్లాడు అతనికి మధ్యలో




ఒక మధ్యవర్తితో సెటిల్మెంట్ ఎవరు ఫోన్ చేసినా ఆ అవినీతి తిమింగలం ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యకుండా మధ్యవర్తితో బేరసారాలు.

RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 478 ఆదివారం 30 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## ఆత్మాహుతి దాడిపై పాకిస్థాన్ ఆరోపణలు ఖండించిన భారత్



**న్యూ ఢిల్లీ, జూన్ 29:** పాకిస్థాన్‌లో సైనికుల వాహనమే లక్ష్యంగా చేసుకుని జరిపిన ఆత్మాహుతి దాడిలో 13 మంది సైనికులు మరణించారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ ఆరోపించింది. ఈ ఆరోపణల పై భారత్ స్పందిస్తూ పాక్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇవి తప్పుడు ఆరోపణలని తేల్చి చెప్పింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణదీర్ జైశ్వాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం వెల్లడించారు. శనివారం(జూన్ 28న) నాడు

మిగతా 2లో

## భారత్ పై మరోసారి విషం కక్కిన ఆసిం మునీర్

**పాకిస్థాన్:** పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ మరోసారి తన వక్రబుద్ధిని బయట పెట్టుకున్నారు. భారత్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఇటీవల వ్యాఖ్యానించిన మునీర్ తాజాగా భారత్ ను బెదిరించే ప్రయత్నం చేశారు. కరాచీ లోని నేషనల్ అకాడమీలో శనివారం జరిగిన కార్యక్రమానికి మునీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మునీర్ మరోసారి భారత్ పై ద్వేషం కక్కారు. పాకిస్థాన్ పై భారత్ రెండు సార్లు అకారణంగా దాడికి పాల్పడిందని

మిగతా 2లో



# బీఆర్ఎస్ పోయినా...
# అవినీతి పోలేదు

## తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చిన కాంగ్రెస్

- తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం
- పసుపు రైతుల 40 ఏళ్ల కలను నెరవేర్చిన ప్రధాని మోదీ
- బోర్డు ఏర్పాటుతో రైతులకు మేలు
- బోర్డుకు అనుబంధంగా ఇందూరులోనే భారత్ ఆర్గానిక్ లిమిటెడ్
- దేశంలో నక్సలిజాన్ని అంతమొందిస్తాం
- నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా



**నిజామాబాద్:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి పోలేదు అని అమిత్ షా అన్నారు నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతికి పాల్పడిందాలేదా?అని ప్రజలను అమిత్ షా ప్రశ్నించారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని విమర్శించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కార్యాక్రమానికి హాజరయ్యారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారని కేంద్రమంత్రి అమిత్ షా గుర్తు చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందన్నారు. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయని ఆయన చెప్పారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయని వివరించారు. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుందని అమిత్ షా వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ తప్పక అధికారంలోకి వస్తుందని అమిత్‌షా

మిగతా 2లో



# పాలనలో...
# ఏఐ వినియోగం

## రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం


- అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఏఐ
- వారికి నాలుగు రోజులపాటు శిక్షణ
- ఒక్కోశాఖలో ముగ్గురు లేదా నలుగురుకి బాధ్యతలు
- ఏఐ ఛాంపియన్స్, ఏఐ కేటలిస్టులుగా ...

పాలనలో ఏఐ వినియోగంపై వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో ఇటీవల మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు వివిధ శాఖలకు నేతృత్వం వహిస్తున్న ఐఏఎస్, ఐపీఎస్‌లు హాజరయ్యారు. డిజిటల్, ఏఐ పాలనకు సిద్ధంగా ఉండాలని సీఎస్ సూచించారు. ఏఐ వినియోగానికి ప్రతిశాఖలో అధికారులు, సిబ్బందిని ఎంపిక చేసి వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా శిక్షణ ఇవ్వాలని ఆభేటీలో నిర్ణయించారు ప్రయోగాత్మకంగా రాష్ట్రస్థాయిలో ఒక్కోశాఖలో ముగ్గురు లేదా నలుగురిని ఎంపిక చేస్తున్నారు. వారిని ఏఐ ఛాంపియన్స్, ఏఐ కేటలిస్టులుగా వ్యవహరించేవారిని గుర్తించి వివరాలు పంపాలని ఐటీశాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్‌కుమార్ ఇటీవల అన్ని శాఖలకు లేఖలు రాశారు. డైరెక్టర్ లేదా అంతకన్నా ఎక్కువస్థాయి సీనియర్ అధికారి ఏఐ ఛాంపియన్‌గా ఉంటారని తెలిపారు. డిజిటల్ పరిజ్ఞానం, అవగాహన, అనుభవం, ఆసక్తి ఉన్న మిడిల్ ర్యాంక్ అధికారులను ఏఐ కేటలిస్టులుగా ఎంపిక చేస్తారు.

2

## 14 మంది రిమాండ్‌కు న్యాయస్థానం తిరస్కరణ

**మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి ఘటనలో నిందితులను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**



మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి ఘటనలో బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తోపాటు 14 మంది రిమాండ్‌కు న్యాయస్థానం తిరస్కరించింది. శనివారం సాయంత్రం బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం వనస్థలిపురంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, రిమాండ్‌కు తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## మరి కాసేపట్లో చంపేస్తాం దమ్ముంటే కాపాడుకో'

- ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపులు
- ఆస్పత్రి నుంచే పోలీసులకు ఫిర్యాదు



జూన్ 23న రఘునందన్‌రావుకు బెదిరింపు ఫోన్ కాల్ రావడంతో రాష్ట్ర డీజీపీతో పాటు సంగారెడ్డి, మెదక్ ఎస్పీలకు ఆయన ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు ఆర్మ్‌డ్ సిబ్బందితో పాటు ఎస్కార్ట్ వాహనంతో రక్షణ కల్పించారు. రెండు రోజుల క్రితం యశోద హాస్పిటల్‌లో చేరిన రఘునందన్ రావు కాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు మళ్లీ బెదిరింపు ఫోన్‌కాల్‌లు రావడం కలకలం రేపింది. దీంతో రఘునందన్‌రావు హాస్పిటల్ నుంచే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## డీఎస్ ఆత్మ క్షోభిస్తుంది


- బీజేపీ, ఆరెస్సెస్ సిద్ధాంతాల వ్యతిరేకి డీ శ్రీనివాస్
- ఆయన విగ్రహాన్ని బీజేపీ నేత ఆవిష్కరించడం ...కాంగ్రెస్‌ను ఆహ్వానించకపోవడం దారుణం
- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం



కొడుకు తీరుతో డీఎస్ ఆత్మ క్షోభిస్తుంది మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు డీ శ్రీనివాస్ జీవితాంతం లౌకికవాదిగా ఉన్నారని, బీజేపీ, ఆరెస్సెస్ సిద్ధాంతాలను ఎప్పుడూ అంగీకరించలేదని, అలాంటి నేత విగ్రహాన్ని బీజేపీ నాయకుడితో ఆవిష్కరించడం వల్ల ఆయన ఆత్మ క్షోభిస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

2

## విమానం ప్రమాదం వెనుక.. కుట్రా?



2

# ఆత్మాహుతి దాడి పై పాకిస్థాన్ ఆరోపణలు ఖండించిన భారత్

ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో సైనికుల వాహనం వైపునకు ఒక వ్యక్తి వేగంగా దూసుకొచ్చి తనను తాను పేల్చేసుకున్నాడు. ఈ ఘటనలో 13 మంది సైనికులు అక్కడి కక్కడే మరణించారు. మరో 10 మంది ఆర్మీ సిబ్బందితోపాటు 19 మంది పౌరులు తీవ్రంగా గాయపడ్డారని జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. శుక్రవారం అంటే జూన్ 27 న దక్షిణ వజీరిస్థాన్‌లో నిఘా వర్గాలు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు సైనికులతోపాటు 11 మంది ఉగ్రవాదులు మరణించారు. ఈ ఘటన జరిగిన మరునాడే ఈ ఆత్మహుతి ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన నేపథ్యంలో భారత్ పై పాక్ ఆరోపణలు గుప్పించింది. ఆ దాడికి భారతదేశమే కారణమంది. అయితే, గంటల వ్యవవధి లోనే ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌నకు చెందిన ఉసూద్ అల్ హర్బ్ ప్రకటించారు. దీంతో పాక్ వక్రబుద్ధి మరోసారి బయటపడినట్లు అయ్యింది. కాగా, పాక్ ఆరోపణలు భారత్ తీవ్రంగా ఖండించింది.

2021లో ఆఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం తిరిగి అధికారం లోకి వచ్చింది. అనంతరం ఆఫ్ఘానిస్థాన్ సరిహద్దుగా ఉన్న పాకిస్థాన్ ప్రాంతంలో హింస బాగా పెచ్చురిల్లింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ పలు ఆరోపణలను గుప్పించింది. ఈ ఆరోపణలను ఆఫ్ఘాన్ ఖండించింది. అదీకాక ఈ ఏడాది బెలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వ ప్రాంతంలో ప్రభుత్వానికి, సాయుధ దళాలకు మధ్య జరుగుతున్న పోరులో 290 మంది మృతి చెందారు.

## పాలనలో ఏఐ వినియోగం!

హైదరాబాద్: అన్ని రంగాలను ప్రభావిత చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పాలనలో విస్తృతంగా వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శాఖల వారీగా సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న సిబ్బందిని సిద్ధం చేస్తోంది. ఏఐ ఛాంపియన్లు, ఏఐ కేటలిస్టుల పేరిట వివిధ శాఖల్లో సిబ్బందిని ఎంపిక చేస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ వాధ్వాని ఫౌండేషన్‌తో కలిసి శిక్షణచ్చి ఏఐ వినియోగ బాధ్యతలను అప్పగించేందుకు కసరత్తు చేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావితం చేయని రంగమే లేదు. ప్రపంచవ్యాప్తంగా చిన్న చిన్న సంస్థలు ఏఐని ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయి. రానున్న రోజుల్లో కృత్రిమ మేథ వినియోగం మరింత పెరగనుంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం పాలనలో ఏఐ వాడుకోవాలని నిర్ణయించింది. ప్రజలకి సకాలంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందాలంటే పాలనా యంత్రాంగంలో మరింతవేగం, కచ్చితత్వం, స్పష్టత అవసరమని సర్కారు భావిస్తోంది.పాలనలో ఏఐని ఉపయోగిస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని రాష్ట్ర ప్రభుత్వ విశ్వసిస్తుంది. ఆ దిశగా అడుగులు వేస్తోంది. వివిధ అంశాలపై అధ్యయనాలు, ప్రణాళికలను వేగంగా, మరింత కచ్చితత్వంతో చేయవచ్చని భావిస్తోంది. ఈ నేపథ్యంలో అన్ని శాఖలని ఏఐ వినియోగానికి సమాయత్తం చేస్తోంది. పాలనలో ఆర్టిఫిషియల్ వినియోగంపై ప్రముఖ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ వాధ్వాని ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వెంటనే ఏఐని ఎక్కడ అమలు చేయవచ్చు. దీర్ఘకాలికంగా ఎలా వినియోగించవచ్చు. ఏ విషయాల్లో ఉపయోగిస్తే ఎలాంటి ఫలితాలు ఉంటాయనే అంశంపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది.వారికి నాలుగు రోజులపాటు వాధ్వాని సంస్థ శిక్షణ ఇవ్వనుంది. అనంతరం నిపుణుల సమక్షంలో మూడు నెలలపాటు ఏఐ ఛాంపియన్లు, ఏఐ కేపిటలిస్టులు ప్రయోగాత్మకంగా ప్రాజెక్టులు చేస్తారు. అందులో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ఇవ్వనున్నారు. ఆ తర్వాత వారి ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయిలో సిబ్బందిని ఏఐ వినియోగంలో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. మంత్రిమండలి సమావేశాల నిర్వహణలోనూ డిజిటల్ వినియోగంపై ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. కేబినెట్ అజెండా, టేబుల్ ఐటెమ్స్‌ను ఈఫైలింగ్ చేసి డిజిటల్ కాపీలు భద్రపరచనున్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న డిజిటల్ ఆఫీస్, ఈఫైలింగ్ విధానాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. జులై 10న జరగనున్న కేబినెట్ సమావేశంలో ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## మరి కాసేపట్లో చంపేస్తాం దమ్ముంటే కాపాడుకో'

హైదరాబాద్: బీజేపీ నాయకుడు, ఎంపీ రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. 'ఆపరేషన్ కగార్' ఆపాలంటూ 2 వేర్వేరు నంబర్ల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. ఏపీ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు 5 బృందాలు రంగంలోకి దిగాయన్నట్లుగా వారు తెలిపారు. తమ టీమ్‌లు హైదరాబాద్ నగరంలో ఉన్నాయని, మరికాసేపట్లో చంపేస్తామని హెచ్చరించారు. దమ్ముంటే కాపాడుకోవాలని రఘునందన్‌రావుకు సవాల్ విసిరారు. తమ ఫోన్లు ట్రేస్ చేసేందుకు యత్నిస్తున్నారని, తమ సమాచారం దొరకదని చెప్పారు. ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని మావోయిస్టులు కాల్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లుగా తెలిసింది.

## డీఎస్ ఆత్మ క్షోభిస్తుంది

హైదరాబాద్, జూన్ 29: మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు డీ శ్రీనివాస్ జీవితాంతం లౌకికవాదిగా ఉన్నారని, బీజేపీ, ఆరెస్సెస్ సిద్ధాంతాలను ఎప్పుడూ అంగీకరించలేదని, అలాంటి నేత విగ్రహాన్ని బీజేపీ నాయకుడితో ఆవిష్కరించడం వల్ల ఆయన ఆత్మ క్షోభిస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో డీఎస్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. డీఎస్ చిత్రపటానికి మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్‌తోపాటు ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ వీ హనుమంతరావు, పలుకార్పొరేషన్ల చైర్మన్లు, పీసీసీ ఉపాధ్యక్షులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. డీఎస్ తనలాంటి ఎందరికో రాజకీయ ఓనమాలు నేర్పారని గుర్తుచేసుకున్నారు. డీఎస్ విగ్రహం ఏర్పాటుకు నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ నాయకుడైన డీఎస్ విగ్రహావిష్కరణకు తమ పార్టీ నాయకులను ఆహ్వానించకపోవడం దారుణమని పేర్కొన్నారు. డీఎస్ కుమారుల వ్యవహారంతో ఆయన ఆత్మ క్షోభిస్తుందని చెప్పారు. త్వరలో హైదరాబాద్‌లో మాజీ మంత్రి ఎం ముఖేశ్‌గౌడ్ విగ్రహావిష్కరణ చేపడతామని, ఇందుకు అవసరమైన స్థలాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు.

## రథయాత్రలో తొక్కిసలాట..

### పూరీలోని గుడించా గుడి వద్ద ఘటన.. ముగ్గురి మృతి

### కలెక్టర్, ఎస్పీపై ప్రభుత్వం వేటు

**పూరీ:** ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున గుడించా గుడి వద్ద జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు, ఒక వృద్ధుడు మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. ముగ్గురు దేవతల విగ్రహాలను రథాల్లో తీసుకెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఉదయం 4.30 గంటల సమయంలో దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకోవడంతో కొందరు కిందపడిపోయి తొక్కిసలాట ప్రారంభమైంది. ఇందులో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. జన సమూహాన్ని నియంత్రించడానికి పోలీసులు చేసిన ఏర్పాట్లు సరిపోలేదని స్థానిక మీడియా పేర్కొంది. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపింది. ముగ్గురి మృతదేహాలను శవ పరీక్షకు పంపినట్టు పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ తెలిపారు. ఈ ఘటన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్, ఎస్పీ స్థానాల్లో కొత్తవారిని నియమించింది. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించింది. క్షమించరాని నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ అన్నారు. ఈ ఘటనకు తాను బాధ్యత వహిస్తున్నానన్నారు.

# ఎయిరిండియా విమానం ప్రమాదం వెనుక..కుట్రా?



అహ్మదాబాద్ జూన్ 29: దేశ వ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం పై దర్యాప్తు ముమ్మరం అయింది. బ్లాక్ బాక్స్ లభించిన తరువాత కుట్ర కోణం సైతం వెలుగు లోకి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ దిశగా విచారణ చేపట్టింది. ఈ దుర్ఘటన పై ప్రస్తుతం విమాన ప్రమాద పరిశోధన బ్యూరో (ఏఏఐబి) దర్యాప్తు కొనసాగిస్తోంది. కుట్ర కోణంలో కూడా దర్యాప్తు సాగిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహెూల్ తెలిపారు. ఎయిర్ ఇండియా విమానం బ్లాక్ బాక్స్ ను స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. జూన్ 12 వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ కు టేకాఫ్ తీసుకున్న ఎయిర్ ఇండియా ఏఐ 171 బోయింగ్ డ్రీమ్ లైనర్ 787-8 విమానం కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒకరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. విమానం టేకాఫ్ అయిన వెంటనే మేఘానినగర్ ప్రాంతం లోని బీజే మెడికల్ కాలేజీ పై కూలిపోయింది. ఆ తరువాత మంటలు చెలరేగాయి. విమాన ప్రయాణికులు, సిబ్బందితో పాటు ఈ ప్రమాదంలో కాలేజీకి చెందిన తొమ్మిది మంది విద్యార్థులు, వారి బంధువులు కూడా మరణించారు. ఈ ప్రమాదం చాలా అరుదైనదని కేంద్రమంత్రి మురళీధర్ మహెూల్ అభివర్ణించారు. రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడం ఎప్పుడూ జరగలేదని అన్నారు. రెండు ఇంజిన్లు ఎందుకు పనిచేయడం ఆగిపోయాయనేది విచారణ నివేదిక వచ్చిన తర్వాత తెలుస్తుందని అన్నారు. బ్లాక్ బాక్స్‌లో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ ఉందని, అందులో ఇద్దరు పైలట్ల మధ్య సంభాషణ రికార్డయిందని పేర్కొన్నారు. వాళ్లు ఏం మాట్లాడుకున్నారనది ఇప్పుడే చెప్పడం తొందరపాటు అవుతుందని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. సమగ్ర నివేదిక మూడు నెలల్లో వస్తుందని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా ప్రమాదం తర్వాత ప్రయాణికులు విమాన ప్రయాణం గురించి భయపడటం సహజమేనని మురళీధర్ మహెూల్ అన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆదేశాల మేరకు అన్ని డ్రీమ్ లైనర్లను తనిఖీ చేశామని, అవన్నీ సురక్షితంగా ఉన్నాయని తేలిందని చెప్పారు. ప్రైవేట్ ఎయిర్ లైన్స్ సంస్థలు సొంతంగా ఉద్యోగాల నియామకాలు చేసుకోకూడదని ఆయన తేల్చి చెప్పారు. డీజీసీఏ అనుమతి లేకుండా ఎలాంటి నియామకాలు జరగబోవని అన్నారు. ప్రైవేట్ ఎయిర్ లైన్స్ యాజమాన్యాలు ఎవరిని పడితే వారిని ఉద్యోగాల్లోకి తీసుకోలేవని, కొన్ని అర్హతలు తప్పనసరిగా ఉండాలని చెప్పారు.

## భారత్ పై మరోసారి విషం కక్కిన ఆసిం మునీర్

వ్యాఖ్యానించారు. భారత్ దుందుడుకు చర్యలకు పాల్పడు తోందని, పాకిస్థాన్ మాత్రం ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడుతోందని అన్నారు. పాకిస్థాన్ పూర్తిగా ఉగ్రవాదాన్ని అణిచివేసే పనిలో ఉంటే భారత్ మాత్రం ఉద్రిక్తతలు పెంచేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్ పూర్తిగా శాంతిని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించిందని కితాబిచ్చుకున్నారు. న్యూదిల్లీకి వ్యూహాత్మక ముందు చూపు కొరవడిందని, ప్రాంతీయ ఉద్రిక్తతలు రెచ్చగొడుతోందని, మరోసారి తమ పై దాడులకు పాల్పడితే బలంగా స్పందిస్తామని మునీర్ వ్యాఖ్యానించారు. తాజాగా పాకిస్థాన్ లోని వజీరిస్థాన్ ప్రాంతంలో కొందరు తీవ్రవాదులు పేలుడు పదార్థాలతో నిండిన కారుతో పాక్ సైనికులు వెళ్తున్న కాన్వాయ్‌ని ఢీ కొట్టారు. ఈ దాడిలో 13 మంది పాకిస్థాన్ సైనికులు మృతి చెందారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందని పాకిస్థాన్ సైన్యం ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది.

## బీఆర్ఎస్ పోయినా...అవినీతి పోలేదు



దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయమైందని తెలుస్తోందని వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారని చెప్పారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని అమిత్? షా వెల్లడించారు. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారని ఆయన అన్నారు. దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం : మావోయిస్టులు (నక్సలైట్లు) తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 'పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసిందని ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో ఆదేశానికి, ప్రపంచానికి తెలిసింది అని అమిత్?షా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని మాత్రమే కాకుండా దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు.నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండని అక్కడ ఉన్న సభికుల్ని ఉద్దేశించి అమిత్‌షా అన్నారు. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కోరారు. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్?షా పిలుపునిచ్చారు. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారంతా జన జీవన స్రవంతిలోకి వచ్చేసినట్లు గుర్తుచేశారు.

## 14 మంది రిమాండ్‌కు న్యాయస్థానం తిరస్కరణ



హైదరాబాద్: మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి ఘటనలో బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తోపాటు 14 మంది రిమాండ్‌కు న్యాయస్థానం తిరస్కరించింది. శనివారం సాయంత్రం బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం వనస్థలిపురంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, రిమాండ్‌కు తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మహాన్యూస్ ఛానల్‌పై శనివారం కొందరు అగంతకులు దాడి చేశారు. మధ్యాహ్నం సమయంలో 20 మంది వరకు ఒక్కసారిగా కార్యాలయం వైపు దూసుకెళ్లి కర్రలు, రాడ్లతో విరుచుకుపడ్డారు. కార్యాలయం వెలుపల ఉన్న ఉద్యోగుల వాహనాలు, పర్నీచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పూల కుండీలను పగులగొట్టారు. అభిమాన నాయకులను కించపరిచేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని నినాదాలు చేశారు. కొందరు కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ ఘటనలో ఇద్దరు మహాన్యూస్ సిబ్బంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు మహాన్యూస్ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. మహాన్యూస్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. దాడికి నిరసనగా మహాన్యూస్ ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఓ రాజకీయ పార్టీకి చెందిన వారే కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని మహాన్యూస్ ఛైర్మన్ మారెళ్ల వంశీకృష్ణ ఆరోపించారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# పని కావాలంటే ముడుపులు తప్పనిసరి..!

మొదటి పేజీ తరువాయి

-అక్కడ అటెండర్ కానుంచి ఆపరేటర్ వరకు ముట్ట చెప్తేనే తప్ప లేకపోతే సర్టిఫికెట్లు కావు.

-లబ్ధిదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

-సర్టిఫికెట్ల కోసం లబ్ధిదారుల పాట్లు, కార్యాలయం ముందు పడి కాపులు

-అన్నదమ్ములది అయినా, తల్లిదండ్రులైన ఫైలు కదలాలంటే ముడుపులు చెల్లించాల్సిందే.


-ఫ్యామిలీ సర్టిఫికెట్ లో పేర్లు సరిగా లేకపోయినా అక్కడ లంచం తోనే పని జరుగుతుంది.

-ముక్కు మీద వేలేసుకుంటున్న, గరిడేపల్లి మండల ప్రజలు


-ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్న ప్రజలు.

-అధికారుల నిర్లక్ష్యం, మధ్యవర్తుల అక్రమాలు పెరిగిపోయాయి.






ప్రజలకు ఏ చిన్న పని కావాలన్నా తాసీల్దార్ కార్యాలయానికి వెళ్ళాల్సిందే. కానీ అదే తాసీల్దార్ కార్యాలయం అవినీతిలో కూరుకుపోయింది. కొంతమంది సిబ్బంది గుంపుగా ఏర్పడి ఆఫీసు బయట జిరాక్స్ సెంటర్ ల నిర్వహకులతో కుమ్మక్కై ఇష్టారీతిన వసూళ్లు చేస్తున్నారు. నేరుగా ఆఫీసు కి వెళ్ళి అప్లికేషన్ పెడితే పనులు కావట్లేదని, బయట ఉన్న జిరాక్స్ సెంటర్ ల వద్దకు వెళ్ళి ముడుపులు సమర్పించుకొని అక్కడ అప్లికేషన్ ఇస్తేనే పనులు జరుగుతున్నాయని ప్రజలు చెప్తున్నారు. కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కావాలంటే మూడు వేలు తప్పనిసరిగా ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. అదే రేషన్ కార్డ్ కోసం అయితే లెక్కే లేదు. రేషన్ కార్డు కొరకు అప్లై చేసుకుంటే భూమి ఎక్కువ ఉంటే ఒక ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున డిమాండ్ చేస్తున్నారు. అలా ఎన్ని ఎకరాలు ఉన్నవారికి అయినా రేషన్ కార్డ్ ఇస్తున్నారు. కళ్యాణ లక్ష్మి మరియు రేషన్ కార్డుల కోసం ప్రైవేట్ వ్యక్తులు, కింది స్థాయి సిబ్బందే ఎంక్వయిరీ కి వెళ్తున్నారు. ఎంక్వయిరీ కి వెళ్తే కచ్చితంగా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే అని, ఇవ్వకపోతే అప్లికేషన్ రిజెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించాలనుకున్న సేవలు, అధికారుల చేతుల్లో లంచం లేకుండా ముందుకు సాగటం లేదు. ఇది ఒక్క రోజు సమస్య కాదని, ఎన్నో నెలలుగా ఇదే జరుగుతోందని, అధికారుల నిర్లక్ష్యం, మధ్యవర్తుల అక్రమాలు పెరిగిపోయాయి. ప్రజలు అనవసరంగా ఇబ్బందులు పడుతున్నారు. పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. అవినీతి ఆరోపణలపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు న్యాయం దూరంగా మారకుండా, సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రత్యేక కథనంతో 2భాగంలో




**ఏసీబీ దాడులు జరుగుతున్న, రోజురోజుకు పెరుగుతున్న అవినీతి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యం పని కావాలంటే ముడుపులు తప్పనిసరి..!జిరాక్స్ సెంటర్ ల నిర్వహకులతో కుమ్మక్కై ఇష్టారీతిన పైసా వసూల్ జిరాక్స్ సెంటర్ ల వద్దకు వెళ్ళి ముడుపులు సమర్పించుకొని అక్కడ అప్లికేషన్ ఇస్తేనే పనులు. భూమి ఎక్కువ ఉంటే ఒక ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున డిమాండ్. కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కావాలంటే మూడు వేలు తప్పనిసరి ఎంక్వయిరీ కి వెళ్తే కచ్చితంగా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే.ఇవ్వకపోతే అప్లికేషన్ రిజెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.అధికారుల చేతుల్లో లంచం లేకుండా ముందుకు సాగటం లేదు. పాస్ బుక్ లు తనిఖీ చేస్తే ఆ అవినీతి తిమింగలం బండారం అంతా బయటకు వస్తుంది. చనిపోయిన వ్యక్తులనే సాక్షాలుగా సంతకాలు కూడా పెట్టించడంలో ఎమ్మార్వో స్టైలే వేరు.కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ఐ దగ్గర నుంచి మొదలుపెడితే ఎమ్మార్వో దాకా దొరికినంత దోచుకోవడం..**

# మేళ్లచెరువు,చింతలపాలెం

## స్విమ్మింగ్ పూల్ తలపిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జి..

-ప్రజల ప్రాణాలతో చెలగాటం
-మూసివేయబడిన మేళ్లచెరువు
చింతలపాలెం అండర్ పాస్ బ్రిడ్జి..
-రైల్వే గేటు వద్ద నిర్మించిన అండర్పాస్ బ్రిడ్జి
-అడుగులు మేరా నీరు -ప్రయాణికులకు
ఎంతో ఇబ్బందికరంగా
కూలీల ఆటోలతో రద్దీగా ఉండే ఈ మార్గం



మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా హుజూర్నగర్:తెమేళ్లచెరువు నుండి చింతలపాలెం కి వెళ్లే అండర్ పాస్ బ్రిడ్జిని పూర్తిగా మూసివేశారు. మేళ్లచెరువు నుండి చింతలపాలెం వెళ్లే మార్గంలో రైల్వే గేటు వద్ద నిర్మించిన అండర్పాస్ బ్రిడ్జి చిన్న వర్షానికి కూడా పూర్తిగా నిండి స్విమ్మింగ్ పూల్ ను తలపించే విధంగా రెండు అడుగులు మేరా నీరు నిలబడుతుంది. ప్రయాణికులకు ఎంతో ఇబ్బందికరంగా మారిన ఈ మార్గం అనునిత్యం రద్దీగా ఉంటుంది. ఇది పొ లాలకు పోవడానికి ప్రధాన మార్గం కావడంతో నిత్యం ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చే కూలీల ఆటోలతో రద్దీగా ఉండే ఈ మార్గం ఎంత ప్రమాదకరంగా ఉందో మాటలతో చెప్పడానికి వర్ణనాతీతం. ఈ మార్గంప్రస్తుతం మూసి వేయబడింది. ఇలా వర్షం వచ్చినప్పుడల్ల ఈ మార్గాన్ని బందు చేసుకుంటూ పోతే మూడు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది కాబట్టి ఈ మూడు నెలలు ఈ మార్గం మూసుకుపోయి తర్వాత ఈ రహదారిదారులు తెరుచుకుంటాయి కాబోలు అనిఅక్కడ ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గం ఎలా ఉందంటే పూర్వం రావణాసురుడు సహోదరుడు కుంభకర్ణుడు నిద్ర మాదిరిగా ఆరు నెలలు పడుకొని ఆరు నెలలు మెలకువతో ఉంటాడంట ఆ చందాన ఉంది ఈ మార్గం అని ఇక్కడ స్థానికులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్యను సత్వరం పరిష్కరించాలని స్థానికులు అంటున్నారు.

# బిఆర్ఎస్ గుండాల అరాచకాలు అరికట్టాలి



-మహా న్యూస్ పై దాడి హేయమైనది
-ప్రజా సమస్యల్ని ప్రజలకు అందించే చానల్ల పై దాడి సరికాదు
-బిఆర్ఎస్ గుండాల అరాచకాలు అరికట్టాలి
-డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: నిరంతరం ప్రజలకు..ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియాపై బీఆర్ఎస్ గూండాలు దాడి చేయడం దారుణమని డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ మండిపడ్డారు. 20వ వార్డు లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ..నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న మహా న్యూస్ పై దాడి చేయడం బిఆర్ఎస్ గుండాల మూర?త్వమని,మహా న్యూస్ చానల్ తెలంగాణలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచిన ఛానల్ అని, బీఆర్ఎస్ నాయకులకు అధికారం,పదవులు కోల్పోగానే మతిభ్రమించినట్టు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోనే మంచి మంచి విశ్లేషణలు, చర్చలు, వార్తలతో ప్రజల మన్ననలు పొందిన మహా న్యూస్ పై చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సీతాబాలు, సీనియర్ నాయకులు మెరుగురాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్ల అనిల్ పలువురు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



వేంసూరు//మనప్రజాప్రతినిది : ఆదివారం వేంసూరు మండల పరిధిలోని లక్ష్మీనారాయణపురం,మర్లపాడు,భీమవరం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందా కృష్ణ పిలుపు మేరకు గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికలాధికరిగా సీనియర్ నేత కలపాల ఏసు వ్యవహరించారు. లక్ష్మీనారాయణపురం గ్రామ అధ్యక్షునిగా అబ్బదాసరి బాబురావు,భీమవరం గ్రామ అధ్యక్షునిగా సుదిమల్ల రవిబాబు,మర్లపాడు గ్రామ అధ్యక్షునిగా సాధు శరత్ లు ఎన్నికైనట్లు ఏసు తెలిపారు.జూలై 07 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలని,జెండా ఆవిష్కరణలు చేయాలని ఆయా గ్రామాలలో జరిగిన సమావేశాలలో కలపాల పిలుపునిచ్చారు

# పీడీ యాక్ట్ అమలు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి 35 సం,, పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.

# ముందస్తుగా అరెస్టులు



వేంసూరు మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 29 : శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ఖమ్మంజిల్లా వేంసూరు మండల గ్రామ పంచాయతీ కార్మికులను,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ను వేంసూరు పోలీసులు ముందస్తుగా తెల్లవారు జామున అరెస్టులు చేశారు.ఈ సందర్భంగా మల్లూరు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,కనీస వేతనాలు,నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,పని చేస్తున్న వారందరిని పర్మినెంట్ చేయాలని న్యాయమైన డిమాండ్ ల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కు వెళ్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించడం సరి కాదని అన్నారు.అరెస్టయిన వారిలో కార్మికులు మల్లెల్లి రాము, మైసాక్షి మహేశ్వరరావు,దైద సుధాకర్,జొన్నలగడ్డ వీరయ్య,దేవదాసు,కొప్పుల ఆంజనేయులు వున్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపు



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 29: ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామియా మసీదు కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఉచిత హెల్త్ క్యాంపు ను సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినటువంటి మసీదు కమిటీ అధ్యక్షకార్యదర్శులు షేక్ నాయబ్ రసూల్,కమల్ పాషా,కమిటీ పెద్దలకు, ముందుకు వచ్చినటువంటి పట్టణ డాక్టర్లకు అభినందనలు తెలిపారు .ఎల్లుండి డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ లు అందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో డాక్టర్లందరూ తమ యొక్క వృత్తి పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వారిని చులకనగా చూడవద్దని తెలియజేశారు. ప్రజలందరూ తమ యొక్క ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, స్వీయ ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతోపాటు డాక్టర్ల సహకారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో మరింత మంది డాక్టర్లు రావాల్సిన అవసరం ఉందని, గతంలో ఇలాంటి పరిస్థితి లేదని దీనికి ప్రధాన కారణం ప్రజల యొక్క జీవన విధానంలో మార్పులు రావడమేనని అన్నారు ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సేవ చేస్తున్నటువంటి జామే మసీదు కమిటీ వారిని మరియు పెద్ద మనసుతో ముందుకు వచ్చినటువంటి డాక్టర్ అశోక్ కుమార్ డాక్టర్ లక్ష్మణ్ సాయి డాక్టర్ మౌలాలీలను అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మసీదు కమిటీ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: బెస్ట్ అవైలబుల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ తరపున పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు నిన్నటి రోజున జిల్లా కలెక్టర్ ఆఫీసులో అడిషనల్ కలెక్టర్ మరియు డీ ఎస్ సి డీ ఓ జిల్లా అధికారి ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ బీ ఏ ఎస్ లక్కీ డ్రాను నిర్వహించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ప్రకారంగా లక్కీ డ్రా నిర్వహించాలని కలెక్టర్ కి చుంచు రమేష్ బీ ఏ ఎస్ పేరెంట్స్ జిల్లా అధ్యక్షుడు మరియు ఎం ఎస్ ఎఫ్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి కోరడం జరిగింది దాంట్లో భాగంగా నిన్నటి రోజున సిద్దిపేట జిల్లాలో వర్గీకరణ ప్రకారంగా లక్కీ డ్రాను తీయగా అందులో గ్రూప్ 2 మాదిగ సామాజిక వర్గానికి 9% శాతానికి మొదటి తరగతిలో 52 సీట్లను 5 తరగతికి 53 సీట్లు మొత్తం కలుపుకొని 105 సీట్లు రావడం జరిగింది అందుకు గాను గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బెస్ట్ అవైలబుల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలపడం జరిగింది గ్రూప్ వన్ లో మిగిలినటువంటి ఒకటవ తరగతిలో 5 సీట్లను ఐదవ తరగతిలో 4 సీట్లను మొత్తం కలుపుకొని 9 బ్యాక్ లాక్ సీట్లను గ్రూప్ టు మాదిగ సామాజిక వర్గానికి కలపాలని అధికారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పేరెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చుంచు రమేష్ పెర్క పరుశరాములు మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల కనకరాజు బీ ఏ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సనవాల ఆనందం బీ ఏ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా నాయకులు వాటి అర్జున్, ధర్మేందర్, సనవాల కనకయ్య, వాటు యాదగిరి మరియు జిల్లా పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.




# మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి
## కల్వకుంట్ల వంశీధర్ రావు



-మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన కల్వకుంట్ల వంశీధర్ రావు
-ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాల
-మైసమ్మ తల్లి చల్లని దీవెనలతో మీకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలి అని అమ్మవారిని వేడుకున్నారు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:ఆషాడ మాసం లో భాగంగా సిద్దిపేట పట్టణ కేంద్రంలోని బురుజు మైసమ్మ గుడి వద్ద బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు గారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది అమ్మవారి అనుగ్రహము సిద్దిపేట జిల్లా ప్రజలందరికీ కలగాలని కల్వకుంట్ల వంశీధర్ రావు అమ్మవారి కి మొక్కులు చెల్లించుకున్నారు మరియు సిద్దిపేట ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బురుజు మైసమ్మ కమిటీ సభ్యులు మరియు కెవిఆర్ సేన సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే దాడులా



## జ్వాల తెలుగు మీడియా యాజమాన్యం ..


మన ప్రజా ప్రతినిధి,జూన్ 29:హైదరాబాద్ లోని మహన్యూస్ టీవీ ఛానెల్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడిని జ్వాల తెలుగు మీడియా యజమాన్యం,ఎడిటర్ సి.హెచ్ శివకుమార్ తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారాస పార్టీ అనుబంధ సంస్థల వ్యక్తులు మహాన్యూస్ ఛానెల్ పై దాడి చేయడం సరికాదన్నారు.గత ప్రభుత్వం నిర్వహించిన టెలిఫోన్ ట్యాపింగ్ పై ప్రసారమైన వార్తలను చట్ట పరంగా వ్యతిరేకించే విధానంలో వారు వెళ్లాలన్నారు.ఆర్టికల్ 19 (1)(ఏ) భావ ప్రకటన స్వేచ్ఛ లో భాగంగా జర్నలిజం పనిచేస్తుందన్నారు.ప్రశ్నిస్తే మీడియా కార్యాలయం,జర్నలిస్ట్ ల పైన దాడి చేయడం ఆ పార్టీకి తగదన్నారు.హైదరాబాద్ నగరం మీడియా స్వేచ్ఛకు అండగా నిలిచిందన్నారు.కాగా..కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,అద్దంకి దయాకర్,భాజపా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు,జర్నలిస్టు,ప్రజా సంఘాలు,మేధావులు జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు.జరిగిన ఈ ఘటనకు వారు క్షమాపణ చెప్పాలన్నారు.

# మానవత్వం చాటుకుంటున్న సిమెంటు పరిశ్రమలు

(సూర్యాపేట జిల్లా)//హుజూర్ నగర్: మనప్రజాప్రతినిధి: మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని నాగార్జున సిమెంట్ వారు ఆ గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. అందులో ఒకటి విద్యాలయం. విద్య వ్యాపారంగా మారుతున్న నేటి సమాజంలో ఉచితంగా విద్యను అందించడం నిజంగాఆ గ్రామ ప్రజల అదృష్టమని చెప్పాలి.




-విద్య వైద్యం లాంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న సిమెంట్ ఇండస్ట్రీలు.




నాగార్జున సిమెంట్ వారు మట్టపల్లి గ్రామంలో స్కూల్ ను ఏర్పాటు చేసి చుట్టుపక్కల ఉన్న గ్రామాల పిల్లలకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నారు. 10 వేల రూపాయల తోటి ఇంటర్ విద్య పూర్తి అయ్యే విధంగా కాలేజీ ని ఏర్పాటు చేశారు ఇది నిజంగా హర్షించదగ్గ విషయం. మట్టపల్లి కి పక్కనే ఉన్న మఠంపల్లి గ్రామంలో కూడా సాగర్ సిమెంట్స్ వారు కాలేజీకి,స్కూల్ కి స్థలాన్ని కొని విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే మేళ్లచెరువు గ్రామానికి పక్కనే ఉన్న రామాపురంలో ప్రియా సిమెంట్స్ వారు కూడా ఆ గ్రామ ప్రజల ఆరోగ్య ప్రయోజనాల దృశ్య ఒక హాస్పిటల్ ను ఏర్పాటు చేయడమైనది. కేవలం ఆ గ్రామ ప్రజలకి మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకి కూడా ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు. ఆ ప్రాంతాలలోని సిమెంటు ఇండస్ట్రీలు ఆ ప్రాంత ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఒక స్కూల్ ని, హాస్పిటల్ ని ఏర్పాటు చేసి తమ వంతు సహకారంగా

# ఉచితంగా ఇసుక సరఫరా



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీస్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ ఖమ్మం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్దిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు.ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# కాలనీ , సమస్యలపై

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర:నాగారం మున్సిపల్ పరిధి 6 వార్డు వికాస్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుర్వి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీటింగ్లో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలపై మరియు కాలనీ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ , ట్రెజరర్ రవికుమార్ , కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.





# బెల్టు బాబులకు భయమేది?





- -పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు
- -ఏరులై పారుతున్న మద్యం బార్ షాపులు
- -అధిక ధరలకు మద్యం విక్రయాలు
- -మద్యం షాపు వారే బెల్ట్ షాపులకు సప్లై
- -గ్రామాల్లో మద్యం వేలం పాటలు
- -పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు






**సరుబుజ్జిలి//మనప్రజాప్రతినిధి న్యూస్:** రాష్ట్రంలో బెల్ట్ షాపులు నిషేధంలో భాగంగా ఎక్కడ బెల్టు షాపు ఉండకూడదని తక్షణమే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినప్పటికీ సరుబుజ్జిలి మండలంలో ఉన్న లైసెన్స్ వైన్ షాపుల యజమానులు, అధికారులు ముఖ్యమంత్రి ఆదేశాలను రేఖాతర చేస్తున్నారు వివరాల్లోకి వెళితే మండుటెండలో మంచినీటి కష్టాలు ఉంటాయి కానీ గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం కు మాత్రం ఎలాంటి కొదవ లేదు. బెల్ట్ షాపుల బాబులకు భయం లేదు. గ్రామాలలో అన్ని బెల్ట్ షాపులలో జోరు ఎప్పటి లాగానే కొనసాగుతోంది. లైసెన్స్ వైన్ షాపుల వారు బెల్ట్ షాపులకు ఎంఆర్పి ధరల కంటే ఎక్కువ దవర్లకు అమ్ముతూ నేరుగా బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. బెల్టు షాపుల వారు ఎంఆర్పి ధరపై అదనంగా ఇచ్చి కొని వారు మందు బాబుల జోబులకు చిల్లులు పెడుతున్నారు. అలాగే కొన్ని గ్రామాలలో వేలంపాట వేసి ఊరికి కొంత సొమ్ము కట్టి, మందుబాబులకు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గంజాయి మత్తు పదార్థాలు దొంగతనాలు పై అధిక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ బెల్ట్ షాపులపై మౌనం వహించడంతో విమర్శలకు తవిస్తోంది. మద్యం సేవించి కొంతమంది మానవ మృగాలుగా మారి కుటుంబాలు చిన్నాభిన్న అవుతున్న ఎక్సైజ్, పోలీస్ అధికారులు మామూలు మత్తులో తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. రాత్రి 8 గంటల తర్వాత లైసెన్స్ షాపుల నుండి బెల్టు షాపులకు ఎక్సైజ్ అధికారులు కనుసన్నలలోనే సరుకు సరఫరా చేస్తున్నట్లుగా పలువురు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్ ఉన్న కేంద్రాలలోనే అధిక సంఖ్యలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది . సరుబుజ్జిలి మండలం లో , రొట్టవలస తదితర గ్రామాలు, ప్రాంతాలలో కూలీనాలీ చేసి సంపాదించిన డబ్బులు బెల్ట్ షాపుల ద్వారా మద్యానికి తరలిస్తుండడంతో కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ఏదేమైనా బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు పోలీసులు దృష్టి సారించకపోవడంతో బెల్ట్ రాకెట్టు మూడు గ్లాసులు 6 సీసాలుగా సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వానికి ముఖ్య ఆదాయ వనరు మద్యం అయితే ఎక్సైజ్ వారికి మాత్రం అంతకంటే ఎక్కువ ఆదాయంగా మద్యం అమ్మకాలు అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతి బెల్ట్ షాపు వారు లైసెన్సు మద్యం దుకాణం ద్వారా పోలీసులకు ఎక్సైజ్ వారికి నెలసరి ముడుపులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా సమాచారం ఇస్తే వారు బెల్ట్ షాపు దుకాణాల్లో హడావిడి చేసి మామూలు తంతు నడిపిస్తున్నారని విమర్శలు ఉండనే ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బారుషాపులలో వైన్ షాపులలో మాత్రమే మద్యం విక్రయాలు జరపాలి గాని సరుబుజ్జిలి మండలంలో ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బెల్ట్ షాపులు విక్రయాలు జరుపుతున్నారు. మద్యం బహిరంగంగా సేవించడానికి అనుమతులు లేనప్పటికీ ప్రతి ధాబాలలో, హొటల్లోనూ, పాన్ షాపులలో, బెల్ట్ షాపులలో బహిరంగంగానే మందుబాబులు మద్యం సేవిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చొరవ తీసుకొని గల్లి గల్లి లో ఉన్న బెల్టు షాపులను అదుపు చేయాలని, బెల్టు షాపులకు సహకరించిన వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయించాలని అలా చేస్తే పేద కుటుంబాలు బాగుపడతాయని ప్రజలు కోరుతున్నారు.





# సీజనల్ వ్యాధులు పై అవగాహన



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర :100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీలలో ఈరోజు తడి చెత్త పొడి చెత్త వ్యర్థాల విభజన, ఇంటింటికీ అవగాహన ప్రచారం, సీజనల్ వ్యాధులు రాకుండా ప్రచారం మైక్ ప్రకటన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి,మేనేజర్ వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, పర్యావరణ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్, ఆర్ పిలు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ ప్రజలకు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లె పల్లెల ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

పాలకీడు//మనప్రజాప్రతినిధి: జననేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జులై 7న పల్లె పల్లెల మాదిగ జెండా ఎగరాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య మాదిగ అన్నారు. ఆదివారం నాడు పాలకీడు మండలంలోని మహంకాళి గూడెంలో నూతన ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి పాలకీడు మండల ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ ఇంజమూరి మల్లయ్య



## -ఎమ్మార్పీఎస్ నాయకుడు ఇంజామూరి మల్లయ్య మాదిగ

మాదిగ మండల కో ఇన్చార్జి అమరారపు జేమ్స్ మాదిగ అమరానపు సందీప్ మాదిగలు పాల్గొని గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది అధ్యక్షులుగా పాల్వాయి మర్యాదాస్ మాదిగ ఉపాధ్యక్షులుగా తాళ్లూరు సూరిబాబు మాదిగ ప్రధాన కార్యదర్శిగా బండారు ఏసుదాసు మాదిగ కార్యదర్శిగా చందారపు మర్యాద మాదిగ అధికార ప్రతినిధిగా ఆదిమల్ల మట్టయ్య మాదిగ కోశాధికారిగా ఇంద్ర పెల్లి రామారావు మాదిగలు మరియు 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో పిడమర్తి ప్రేమ్ కుమార్ మాదిగ కొత్తపల్లి దా నిర్వహించడం జరిగినది.

# 47వ జ్ఞానమాల కార్యక్రమం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 47 వ జ్ఞానమాల కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కారింగుల రాజు, జవహర్ నగర్ మాదిగ సంక్షేమ సమితి అధ్యక్షులు బైరపాక చక్రవర్తి దాసు, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము ఇలా కాంతు, ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి జై భీమ్ అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షులు మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అందరికీ



రక్షణగా ఉంది భారతదేశంలో బహుజనుల రాత గీత మారిందంటే ఏ గుడి మసీదు చర్చి కాదు, కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే అందరూ సంతోషంగా వున్నారు, ప్రాథమిక హక్కులను ఆదేశక సూత్రాలను కలిగి ఉన్నారు. తరువాత బహుజన నాయకుడు రషీద్ మాట్లాడుతూ, కరోనా సమయంలో ఏ దేవుడు ఎవరిని ఆదుకోలేదు, గుడిలకు చర్చిలకు మసీదులకు తలుపులు తాళాలు వేశారు, కానీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ప్రజలను కాపాడింది అని గుర్తు చేశారు , ఈ కార్యక్రమంలో, విజయ శంకర్, రామారావు, శ్రీరాములు, శ్రీశైలం, సాయన్న, తదితరులు పాల్గొనీ 50వ వారం జరగబోయే రాజ్యాంగం పై అవగాహన సదస్సును విజయవంతం చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.

# ల్యాప్ టాప్ అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్ :ఉప్పల్ నియోజకవర్గ చిలుక నగర్ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేణుక ముదిరాజ్ గారి కూతురు సంధ్య సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంధ్య కి ల్యాప్ టాప్ నీ వారి నివాసానికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన స్వంత నిధులతో పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న గుడి మధుసూధన్ గారిని



అందరూ స్పూర్తిగా తీసుకుని సవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్:మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీలో 30.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుభాష్ నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గా ఎన్నికై 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 100 కొబ్బరి





కాయలు కొట్టి తన మొక్కులు తీర్చుకున్నా శ్రీ బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయిలు, గంగాధర్, తిరుమలయ్య, బలనర్సింహ, పోచయ్య, కృష్ణ, శంకర్, మల్లేష్, ప్రభు, నరేష్, భాను, లలిత, భాగ్య, మీరభాయ్, లక్ష్మి, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదించాలి

నూతనకల్//మనప్రజాప్రతినిధి:బీసీలను రాజకీయంగా అభివృద్ధి చేయాలని బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బీసీ బిల్లు ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వము



బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో బిల్లు ఆమోదింప చేసి కేంద్రానికి పంపి 3 నెలలు కావస్తున్న ఎలాంటి కదలిక లేకపోవడం బాధాకరమని అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ బిల్లు పంపిన ఈ 3 నెలల కాలంలో సుమారు ఏడుసార్లు కేంద్ర క్యాబినెట్ సమావేశం జరిగిందని కనీసం ఈ బిల్లు గురించి ప్రస్తావనే లేదని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కేవలం ఎనిమిది నెలల కాలంలో చట్టం చేసి దేశవ్యాప్తంగా అమలు చేసిందని మరి బీసీలపై ఎందుకిత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందో బీసీ ల%శీ%తా గ్రహించాలని దేశంలో బీసీలకు బిజెపి ప్రధాన శత్రువు అని ఆగ్రహం వ్యక్తం చేశారు బీసీ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని అందుకు కాంగ్రెస్ బిజెపిలు చిత్తశుద్ధితో కృషి చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ షెడ్యూల్ నైన్ వల్లనే సాధ్యమవుతుందని భారత రాజ్యాంగంలోని రిజర్వేషన్లు మౌలిక సూత్రాలకు అనుకూలమే కాబట్టి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చడం వల్ల కోర్టులు సమీక్షించవని, రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవచేసి అఖిలపక్ష బృందాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకువెళ్లి తెలంగాణ శాసనసభలో ఆమోదించిన బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చర్చే విధంగా ప్రధానమంత్రిని ఒప్పించాలని అవసరమైతే ఢిల్లీలో అఖిలపక్ష పార్టీల అఖిలపక్ష బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు కూడా సిద్ధపడాలని ఆయన కోరారు ఆయన వెంట రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, గీతా పనివారాల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోట్ల ప్రభాకర్ ఉన్నారు

# నూతన కమిటీ ఎంపిక



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మోహన్ రావు కాలనీలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థాన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు, సార్ల రమేష్,ఉపాధ్యక్షుడు పెద్దగౌని సత్య నారాయణ గౌడ్,ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ చారీ,ఉపప్రధాన కార్యదర్శి కాటా పోచయ్య,కోశాధికారి తేలు మధు, ఉప కోశాధికారి వరాల శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బ్రహ్మంప్రచార కార్యదర్శులు బండ సిద్ధులు, జనగాం స్వామి గౌడ్ ,మోతె లింగం రాపోలు అశోక్ ,యశ్వంత్ ,రాజుగౌరవ అధ్యక్షులు హరిబాబు, రాజు యాదవ్ , ఎల్లయ్య, పోలయ్య. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీడియా పై దాడి



## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 29 :చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ.రాష్టంలో పత్రికా,ఆఫీసు ల పైన,మీడియా సంస్థల,కార్యాలయాల పైన,దాడి చేసి మీడియా గొంతు నొక్కి వారిని భయభ్రాంతులకు గురిచేయాలని భారత రాష్ట్ర సమితి, నేతల ప్రయత్నంచడం,అమానుషం, దారుణంఅని, వాళ్ళు తాము ఇంకా అధికారం లో ఉన్నాము,అనే భ్రమలో ఉన్నారు, మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మీరు చేసిన అవినీతి, అక్రమాల,వల్ల మీ అధికారం,పోయి చాలాకాలం అయింది. తస్మాత్ జాగ్రత్త. మీ ఆటలు ఇక సాగవు. మీ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిన మోసం అందరికీ అర్థం అయింది. మిమ్మల్ని భూస్థాపితం చేసే వరకు తెలంగాణ ప్రజలు నిద్రపోరు. మహా న్యూస్ కార్యాలయం పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ప్రభుత్వం,ఈ దాడి కి బాధ్యులైన,వారిపై,వెంటనే కఠిన చర్యలు,తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్ సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు,, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై రాహుల్ రెడ్డి కి

## ఘనంగా సన్మానం చేసిన జర్నలిస్టులు



**-ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై రాహుల్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ప్రింట్ అండ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ మిత్రులు ఘనంగా సన్మానం చేశారు**

మనప్రజాప్రతినిధి//ఎల్లారెడ్డి పేట:ఎల్లారెడ్డి పేట మండలం పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న కొమ్మిడి రాహుల్ రెడ్డి గారిని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పంజా సంపత్ కుమార్, మరియు ప్రధాన కార్యదర్శి మారేపు భూశంకర్ ,ఆధ్వర్యంలో ఎస్సై రాహుల్ రెడ్డి గారిని ,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ సభ్యులు అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు ఇమ్మడి బాబు" ఎర్పుల నారాయణ ,, ప్రధాన కార్యదర్శి భూశంకర్, క్యాషియర్ రెడ్డి మల్ల సత్యనారాయణ ,గౌరవ అధ్యక్షులు పోతుల గాంధీ బాబు, కార్యదర్శి జనగామ రమేష్, సలహాదారులు ముద్రకొాల కృష్ణ , మిరియాల్ కార్, శ్రీనివాస్,బుర్కా రాకేష్,భూనోత్ శ్రీనివాస్, చింతకింది శ్రీనివాస్ ,నాగరాజ్ , మహమ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు

# ఫోన్ ట్యాపింగ్ లో

## కల్వకుంట్ల కుటుంబం జైలుకు ఖాయం



**-వ్యక్తిగత హక్కులను కాలరాసిన చేసిన కేసీఆర్ కుటుంబం**
**-10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు**
**-పది సంవత్సరాల లో అవినీతి అక్రమాలు భూ కబ్జాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు**
**-కాలేశ్వరంలో లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారు**
**-ఫోన్ ట్యాపింగ్ పై ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదు**
**-ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని ప్రజలు అనుకుంటున్నారు**
**-అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్**

మనప్రజాప్రతినిధి//సిద్ది పేట:ఫోన్ ట్యాపింగ్ లో కల్వకుంట్ల కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కెసిఆర్ మాటలు నమ్మిన ప్రజలు రెండు సార్లు అంటే 10 సంవత్సరాల పాటు పాలన అందించేందుకు అవకాశాన్ని ఇచ్చారు అని అన్నారు. కానీ కెసిఆర్ మాత్రం కల్వకుంట్ల కుటుంబం సంక్షేమం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అని అన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల లో అవినీతి అక్రమాలు భూ కబ్జాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అంటూ నీళ్ల పేరిట కాలేశ్వరంలో లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారు అని ఉద్యోగాల కోసం పేపర్ లీకేజీల ద్వారా అమ్ముకున్నారు అని నిధులు కలవకుండా కుటుంబానికి దక్కాయి అని అన్నారు. పది సంవత్సరాలలో ప్రతిపక్ష నాయకుడు లేకుండా ఉండాలని అధికారం కోసం పాకులాడేందుకు అడ్డమైన పనులు చేస్తూ ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారు అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల వ్యక్తిగత హక్కులను కేసీఆర్ కుటుంబం కాల రాసింది అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై ప్రశ్నిస్తే దాడులు చేస్తూ ప్రజలను భయపెడుతున్నారు అని అన్నారు. మీ దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదు అని దాడులు చేసే వారిపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారు అని అన్నారు. మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని ప్రజలు అనుకుంటున్నారు అని అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు అండగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ అర్షద్ ఎన్ ఎస్ యు నాయకులు బబ్బు, శ్రీకాంత్ శేఖర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలో బగ్గుమన్న భూతగాదాలు





మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా :- సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో భూ వివాదం ఘాతుక రూపం దాల్చింది. స్థానికుల సమాచారం మేరకు, అన్న హనుమంతు తన తమ్ముడు రమేష్‌తో భూ తగాదా అంశంపై వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో రమేష్ తన మిత్రుడు జైపాల్‌తో కలిసి పొలంలో ఉన్న సమయంలో, హనుమంతు నీ గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు.దాడిలో జైపాల్ (35) అక్కడికక్కడే మృతిచెందాడు. రమేష్ తీవ్రంగా గాయపడగా, అతన్ని 108 అంబులెన్స్ ద్వారా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సీజనల్ వ్యాధులు పై అవగాహన

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర :100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీలలో ఈరోజు తడి చెత్త పొడి చెత్త వ్యర్థాల విభజన, ఇంటింటికీ అవగాహన ప్రచారం, సీజనల్ వ్యాధులు రాకుండా ప్రచారం మైక్ ప్రకటన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి,మేనేజర్ వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, పర్యావరణ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్, ఆర్ పిలు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ ప్రజలకు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

